తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
13 అక్టోబర్ 2026
పేజీలు : 8



Follow :

## ముహమ్మద్ ప్రవక్త జీవితం సర్వ మానవాళికి ఆదర్శప్రాయం



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 12 (జనంసాక్షి):** విశ్వ ప్రవక్త ముహమ్మద్ గారు కేవలం ముస్లింల కోసం కాదని సర్వ కోటి జీవరాశులకు ఈ విశ్వానికి ప్రవక్తగా అల్లాహ్ నియమించారని విశ్వ ప్రవక్త ముహమ్మద్ గారి వారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని సదర్ జమిాఅత్ ఉలెమా తెలంగాణ రాష్ట్ర నాజిమ్ దారుల్ ఉలూమ్ నల్గొండ, హజ్రత్ మౌలానా షాహ్ సయ్యద్ ఎహ్ సానుద్దీన్ రషాది సాహబ్ తెలిపారు. సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జనప్రియ గార్డెన్ లో జల్సాఏ సీరతున్నబీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన జల్సా సభలో మత పెద్దలు ప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్ర, శాంతి, సహనం, సోదరభావం గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ప్రసంగిస్తూ ప్రస్తుత తరుణంలో మనిషి స్వార్థపూరితమైన నా, నేను, నాకు అనేటువంటి జీవితం కొనసాగిస్తున్నారని, భూలోకం మనిషికి శాశ్వతం కాదని పరలోకం శాశ్వతమని భూలోకంలో చేసిన ప్రతి పనికి పరలోకంలో అల్లాకు జవాబు చెప్పాల్సి ఉంటుందని సదర్ జమిాఅత్ ఉలెమా తెలంగాణ నాజిమ్ దారుల్ ఉలూమ్ నల్గొండ, హజ్రత్ మౌలానా షాహ్ సయ్యద్ ఎహ్ సానుద్దీన్ రషాది సాహబ్, ఖతీబ్ ఏ ఈదేన్ ముఫ్తి సయ్యద్ అమ్జద్ అలీ సాహెబ్ ఖాస్మి అన్నారు. సీరతున్నబి జల్సా కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వీరితోపాటు హజ్రత్ మౌలానా ముఫ్తీ అహ్మద్ ఉల్లా నిసార్ సాహబ్ ఖాస్మి నాజీమ్ దారుల్ ఉలూమ్ రశీదియా మెహెదిపట్నం, హజరత్ గౌస్ మొహియుద్దీన్ సాహబ్ సదర్ జమిాఅత్ ఉలెమా చింతపల్లి, ముఫ్తి రిజ్వాన్ ఖాస్మి, మొహమ్మద్ నజీరుద్దీన్ మౌలానా ఖాస్మిలు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి అమూల్యమైన ప్రసంగాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజాన్ని అనేక చెడు రుగ్మతలు పట్టిపీడిస్తున్నాయని, వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా దైవ విశ్వాసులపై ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉందన్నారు. చావు పుట్టుకల మధ్యన ఉన్న జీవితం ఒక పరీక్షలు వంటిదని దీనిపైనే సాఫల్య వైఫల్యాలపై ఆధారపడి ఉంటాయని అన్నారు. అనంతరం అతిథులకు శాలువాలతో సత్కరించి వారి దువాను పొందారు. ఈ జల్సాలో మహిళలు, యువకులు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ జల్సా కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కమిటీ అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు. జల్సాఏ సీరతున్నబీ కార్యక్రమానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ఖతీబులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మానికి కలియుగ వైకుంఠ శోభ

- శ్రీవారి ఆలయానికి వైభవంగా భూమిపూజ.. శంకుస్థాపన - ధర్మమార్గంలో నడవాలి..
- కులమతాలకు అతీతంగా మానవత్వాన్ని చాటాలి: త్రిదండి చిన్నజీయర్ స్వామి
- ప్రతి భక్తుడూ ఆలయ నిర్మాణంలో భాగస్వామి కావాలి.. ఒక ఇటుక ఇచ్చినా అదే మహాభాగ్యం
- ఖమ్మంలో శ్రీవారి ఆలయ సాకారానికి మంత్రి తుమ్మల కృషి కీలకం: టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు
- ఆలయ నిర్మాణానికి రూ.1.46 కోట్ల విరాళాల ప్రకటన.. ఏడాదిలో ఐదు వేల ఆలయాల నిర్మాణమే లక్ష్యం

వార్తా లోపలి పేజీలో

## వారసత్వ ఇల్లు కూలిపాయే ఇందిరమ్మ ఇల్లు రాకపాయె

### ఇల్లు మంజూరు చేయాలని ప్రజావాణిలో వినతి..

వార్తా లోపలి పేజీలో




## జనం సాక్షి కథనానికి స్పందన

### సీసీ రోడ్డుపై మట్టి కుప్పలను తొలగించిన అధికారులు

**కనగల్లు, అక్టోబర్ 12 (జనంసాక్షి)**
జనం సాక్షి దినపత్రికలో ఈనెల 10న ప్రచురితమైన మదనాపురం దొరేపల్లి గ్రామాలకు వెళ్లే సిసి రోడ్డుపై మట్టి కుప్పలు, వాహనాల రాకపోకలకు అంతరాయం అని కథనంపై సంబంధిత అధికారులు స్పందించి డోజర్ తో మట్టి కుప్పలను, చెత్త కుప్పలను సిసి రోడ్డుపై తొలగించి రహదారి సురక్షితం చేశారు. ఆ రహదారి గుండా వెళ్లే వాహనాల రాకపోకలకు మార్గం సురక్షితమైంది.



(మదనాపురం దొరేపల్లి సిసి రోడ్)



## అభయమొసగే ఆదిలక్ష్మి భద్రాద్రిలో శరన్నవరాత్రి శోభ

**భద్రాచలం అక్టోబర్ 12 (జనంసాక్షి)**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలోని శ్రీ లక్ష్మీతాయారు అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలిరోజు అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మిగతా 3లో

## బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సంబరాలు

### కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 12 (జనంసాక్షి)**
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి బతుకమ్మ వేడుకలు, ఇందిరమ్మ మహిళా డెయిరీ కార్యక్రమం అమలుపై జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ× 2011లో తాను బతుకమ్మ పండుగ గురించి పెద్దగా వినలేదని, నేడు ఈ పండుగ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలను వైభవంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. అందరినీ భాగస్వాములను చేస్తూ, పండుగ కార్యక్రమాలను సురక్షితంగా నిర్వహించేందుకు



అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని మండలాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, స్థానిక సంస్థల అధికారులు సమన్వయ సమావేశాలు నిర్వహించి బతుకమ్మ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వార్తా లోపలి పేజీలో



## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు!

- ○ నిర్ణీత గడువులోగా భూ సర్వే పనులు పూర్తి చేయాలి
- ○ అధికారులకు సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదేశాలు

**భద్రాచలం అక్టోబర్ 12 (జనంసాక్షి)**
ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి ఫిర్యాదును వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా వార్తా లోపలి పేజీలో

# బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సంబరాలు: కలెక్టర్ దివాకర టి.ఎస్.**

మహిళలు బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, బతుకమ్మ నిమజ్జన ప్రాంతాల్లో ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ వ్యవస్థ ఏర్పాటు, తదితర అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతి మండలం నుంచి కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని ఆదేశించారు.

మహిళల ఆరోగ్యం, కౌమారదశలో బాలికలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించే అంశాలను బతుకమ్మ కార్యక్రమాల్లో భాగంగా చేర్చాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.

మొదటి విడత యూనిట్ల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని, రెండు రోజుల్లోగా పశువుల కొనుగోలుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ పథకం అమలులో ఎలాంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. చిన్నపాటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు.

పశువులు పొందే లబ్ధిదారులకు సోలార్ రూఫ్‌టాప్‌తో కూడిన పశువుల షెడ్డు ఉండేలా చూడాలని, యూనిట్‌కు అయ్యే మొత్తం వ్యయం, ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, లబ్ధిదారుడు సమకూర్చు కోవాల్సిన వాటా, తదితర వివరాలతో సమగ్ర ప్యాకేజీ రూపొందించాలని సూచించారు.

మండలాల జనాభా ఆధారంగా క్లస్టర్లను గుర్తించి, ప్రతి క్లస్టర్‌కు అవసరమైన అన్ని సదుపాయాలతో కూడిన సమగ్ర ప్రణాళిక రూపొందించాలన్నారు. ఒక్కో స్వయం సహాయక సంఘానికి పశుగ్రాసం ఉత్పత్తి, మరో సంఘానికి పాల సేకరణ, శుద్ధి వంటి బాధ్యతలను అప్పగించే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఒక క్లస్టర్‌లో 500 పశువులు ఉంటే, వాటికి ఏడాది పొడవునా అవసరమయ్యే పశుగ్రాసం పరిమాణాన్ని ముందుగానే అంచనా వేయాలని తెలిపారు. ఎండు గడ్డి, పచ్చి పశు గ్రాసం, మిశ్రమ పశుగ్రాసం తయారీ, తదితర సదుపాయాలను సమగ్ర ప్యాకేజీలో భాగంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 10 నుంచి 18వ తేదీ వరకు శాఖల వారీగా బతుకమ్మ కార్యక్రమాల రోజువారీ షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తూ, అక్టోబర్ 18న పెవిలియన్ గ్రౌండ్స్‌లో పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధాన కూడళ్లలో పూల బతుకమ్మలను ఏర్పాటు చేయాలని, ట్యాంక్ బండ్లు, చెరువుల వద్ద నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను గ్రామ పంచాయతీలు, మున్సిపల్ శాఖలు సమన్వయంతో చేపట్టాలని తెలిపారు. ట్రాఫిక్ ఐలాండ్లను అందంగా అలంకరించి బతుకమ్మ నమూనాలను ఏర్పాటు చేయాలని, ఏరియా ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మాతా శిశు ఆరోగ్య కేంద్రాల్లో బతుకమ్మ వేడుకల వాతావరణం కల్పించాలని సూచించారు. ఆడపిల్ల జన్మించిన సందర్భాల్లో మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించడం ద్వారా బాలికల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని తెలిపారు. ఆసుపత్రుల ప్రసూతి వార్డుల్లోనూ బతుకమ్మ సంబరాలు నిర్వహించాలన్నారు.

మున్సిపల్ కమిషనర్లు పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో బతుకమ్మ ఇతి వృత్తంతో విద్యుద్దీపాలంకరణలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. దేవాలయాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలోనూ బతుకమ్మ పండుగ ప్రత్యేకతను ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు, బాలికలు, చిన్నారులను భాగస్వాములను చేస్తూ క్రీడా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాలల సంరక్షణ గృహాలు, వృద్ధాశ్రమాలను సందర్శించి అక్కడి వారిని కూడా బతుకమ్మ వేడుకల్లో భాగస్వాములను చేయాలన్నారు. బతుకమ్మ కార్యక్రమాల సందర్భంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మారుమూల గిరిజన గ్రామాలకు ప్రభుత్వ సేవలు చేరాలి

- సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వద్దు..
- అర్హులైన కుటుంబాలకు ప్రయోజనాలు అందించాలి..
- కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ కార్యదర్శి రంజనా చోప్రా..

**భద్రాచల అక్టోబర్ 12 (జనంసాక్షి)**

ఆదివాసీ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టడంతో పాటు మారుమూల గిరిజన గ్రామాలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రంజనా చోప్రా అధికారులకు సూచించారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధి, జీవనోపాధుల మెరుగుదల, అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె స్పష్టం చేశారు.సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ రాష్ట్రాల అధికారులతో నిర్వహించిన సమీక్షలో గిరిజన అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును ఆమె పరిశీలించారు. ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అమలు, ఆది సేవా కేంద్రాల ఏర్పాటు, ఆది కర్మయోగి వాలంటీర్ల గుర్తింపు, మ్యాపింగ్, నమోదు ప్రక్రియలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే ఐటీడీఏల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలు, గిరిజనుల జీవనోపాధుల అభివృద్ధి, ప్రభుత్వ సేవలను గిరిజన ప్రజలకు మరింత చేరువ చేసే చర్యలపై చర్చించారు. ఆది సేవా సమయ్, ఆది సేవా దిన్ కార్యక్రమాల నిర్వహణతో పాటు సీబీసీ ఐగాట్ మైక్రోసైట్‌లో శిక్షణా కోర్సుల నమోదును సులభతరం చేయాలని సూచించారు.వివిధ ప్రభుత్వ పథకాల సమన్వయ అమలు, రాణి దుర్గావతి ఆదివాసీ మహిళా సమ్మేళనం నిర్వహణకు సంబంధించిన అంశాలపైనా సమీక్షించారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అర్హులైన గిరిజన కుటుంబాలకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని రంజనా చోప్రా సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, పీవీటీజీ అధికారి గన్యా, సిబ్బంది కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రగిరి మార్గ్‌లో ప్రభుత్వ స్థలంలో షెడ్డు కూల్చివేత

**అధికారులను అడ్డుకున్న స్థలంలో ఉన్నవారు..**

**కోర్టును ఆశ్రయిస్తామని వెల్లడి..**

**భద్రాచలం అక్టోబర్ 12 (జనంసాక్షి)**

భద్రాచలంలోని భద్రగిరి మార్గ్ పక్కన ఉన్న జీసీసీ ప్రభుత్వ స్థలంలో నిర్మించిన షెడ్డు తొలగింపు ఉద్రిక్తతకు దారితీసింది. ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టారనే ఆరోపణల నేపథ్యంలో సోమవారం రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులు పోలీసుల బందోబస్తు మధ్య కూల్చివేత చేపట్టారు. ఈ క్రమంలో సదరు స్థలం తమదేనని పేర్కొంటూ అక్కడ ఉన్నవారు అధికారులను అడ్డుకోవడంతో కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. రెండు రోజుల క్రితం అధికారులు ఆ స్థలం ప్రభుత్వానికి చెందినదని సూచిస్తూ బోర్డు ఏర్పాటు చేయడంతోపాటు, నిర్మాణాన్ని తొలగించాలని ఆదేశాలు జారీ చేసి సీజ్ చేసినట్లు సమాచారం. కూల్చివేత సమయంలో పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. స్థలం తమదేనని వాదించిన వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించిన అనంతరం రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులు షెడ్డు నిర్మాణాన్ని తొలగించారు. న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తాం తమ స్థలంలో అధికారులు అన్యాయంగా కూల్చివేత చేపట్టారని, న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తామని అక్కడ ఉంటున్నవారు పేర్కొన్నారు. మరోవైపు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు స్పష్టం చేశారు.



## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు!

పరిష్కరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ, భూ వివాదాలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు, నిరుద్యోగ సమస్యలు, వ్యక్తిగత ఇబ్బందులకు సంబంధించిన వినతులను సంబంధిత అధికారులకు పంపించారు. ముఖ్యంగా వృద్ధులు సమర్పించిన అర్జీలను పరిశీలించి, అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత శాఖాధిపతులు ప్రత్యేక శ్రద్ధతో పరిష్కార చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఎలాంటి అర్జీలు పెండింగ్‌లో ఉండకుండా, నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలని ఆదేశించారు.

**గడువులోగా భూ సర్వే పూర్తి చేయాలి**

అనంతరం భద్రాచలం గ్రామంలో కొనసాగుతున్న భూ వినియోగ సర్వే పునఃపరిశీలన పనుల పురోగతిని సబ్ కలెక్టర్ పరిశీలించారు. భూ రికార్డులు ఖచ్చితంగా, పారదర్శకంగా ఉండేలా సర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సర్వేయర్ గౌతమి, ఆమె బృందానికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో సుధీర్, డీఏవో భగవాన్ రెడ్డి, భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్‌తో పాటు నీట్‌లో విజయం.. ఇద్దరికీ ఎంబీబీఎస్ సీట్లు.

**అశ్వాపురం అక్టోబర్ 12 (జనంసాక్షి):**

శ్రీ వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు నీట్‌లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. అశ్వాపురానికి చెందిన బొల్లగాని ప్రజ్వల సురభి మెడికల్ కళాశాలలో, చావిటిగూడెం గ్రామానికి చెందిన రాయ్ ప్రణీత వరంగల్‌లోని ప్రతిమ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్లు సాధించారు.విద్యార్థుల విజయంపై శ్రీ వశిష్ట విద్యాసంస్థల చైర్మన్ లింగమనేని ప్రమీలా రాణి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఉపేందర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ నిమ్మల నవేంద్ర కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇంటిగ్రేటెడ్ కోచింగ్‌తో వైద్య విద్యలో సీట్లు సాధించడం గర్వకారణమన్నారు.గత పదేళ్లుగా విద్యాసంస్థలో ఇంటర్‌తో పాటు నీట్, జేఈఈలకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, విద్యార్థుల విజయమే తమ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.



## పేద కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**- లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం అక్టోబర్ 12 (జనంసాక్షి)**

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.చర్ల మండలానికి చెందిన ఎర్రం రవికుమార్‌కు రూ.24 వేలు, బట్ట కృష్ణకుమారికి రూ.23 వేల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందించడంలో సీఎం రిలీఫ్ ఫండ్ కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ము, ధూళితో అనారోగ్యం.. తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలి

## ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 12 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని అసంపూర్తి రోడ్డు నిర్మాణంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దుమ్ము, ధూళి కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, వెంటనే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. రహదారి నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, వ్యాపారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ప్రజావాణి ఫిర్యాదుల విభాగంలో స్థానిక ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. రోడ్డుపై వాహనాలు రాకపోకలు సాగించే సమయంలో దుమ్ము, ధూళి విపరీతంగా వ్యాపిస్తోందని, సమీపంలోని దుకాణాలు, ఇళ్లలోకి ధూళి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని వారు అధికారులను కోరారు. ప్రజల ఆరోగ్యం, రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కుంజా వెంకటేష్ దొర, బీజేపీ నాయకుడు మొగిలి రామకృష్ణ పాల్గొన్నారు.





## అభయమొసగే ఆదిలక్ష్మి
## భద్రాద్రిలో శరన్నవరాత్రి శోభ

ముందుగా అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృత స్నపనం నిర్వహించి, అనంతరం ఆదిలక్ష్మిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. సామూహిక కుంకుమార్చన, విష్ణు సహస్రనామ పారాయణం, బాలకాండ పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రామాయణ పారాయణదారులు ఎస్.జి.జి. అంతర్వేది కృష్ణమాచార్యులు పారాయణ కార్యక్రమాలను నిర్వహించారు. మారుతీ సదనంలో శ్రీరామాయణ మహాపారాయణాన్ని సంప్రదాయబద్ధంగా కొనసాగించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె. దామోదరరావు, ఏఈవో శ్రవణ్ కుమార్, పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, స్థానాచార్యులు కేఈ స్థలశాయి, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు సంతానలక్ష్మి అలంకారంలో దర్శనం**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు సంతానలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. సంతానలక్ష్మిని ఆరాధించడం వల్ల సంతాన సంబంధిత అవరోధాలు తొలగి, సత్సంతానం, సుఖశాంతులు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

## మద్యం మత్తులో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 12,( జనంసాక్షి):**
పాల్వంచ పట్టణ పరిధిలోని జగ్గుతండాలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. మద్యం మత్తులో క్షణికావేశంతో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు మరియు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మరియు ఫిర్యాదు ఆధారంగా... జగ్గుతండాకు చెందిన అజ్మీర శంకర్ (54) అనే వ్యక్తి కొంతకాలంగా మద్యానికి బానిసై ప్రతిరోజూ తాగుతూ ఉండేవాడు. సోమవారం ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో మద్యం కోసం డబ్బులు తీసుకొని భర్త శంకర్ బయటకు వెళ్లాడు. ఎంతకీ ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య అజ్మీరా లక్ష్మి, కూతురు భూక్య పద్మ లు చుట్టుపక్కల వెతికారు. ఉదయం 11:30 గంటల ప్రాంతంలో తండా శివారులోని రోడ్డు పక్కన ఉన్న రావి చెట్టుపై శంకర్ తాను ధరించిన చొక్కాతో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. కుటుంబ సభ్యులు గట్టిగా కేకలు వేయడంతో స్థానికులైన జాటోత్ లాలు, గుగులోతు రాము, కేలోత్ హార్సింగ్ తదితరులు అక్కడికి చేరుకుని చెట్టు ఎక్కి ఉరిని విప్పి కిందకు దించారు. అయితే అప్పటికే శంకర్ మృతి చెందాడు. మద్యం తాగవద్దని మందలించినందుకు క్షణికావేశంలో మద్యం మత్తులో ఉరివేసుకొని చనిపోయాడని, ఈ మృతిపై తమకు ఎలాంటి అనుమానం లేదని భార్య లక్ష్మి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సాయి సన్నిధిలో గాయత్రీ దేవి అవతారం..

### భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. 108 కలశాలతో అభిషేకం..

**చింతపల్లి, అక్టోబర్ 12(జనంసాక్షి)**



చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు గాయత్రీ దేవి అవతారంలో సాయినాథుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. అనంతరం సాయిబాబాకు మధ్యాహ్న హారతి సమర్పించారు. 108 కలశాలతో సాయినాథునికి పెరుగు అభిషేకం చేశారు. అనంతరం జల్దా జయరాములు గజేంద్రమోక్షం ప్రవచనం చేశారు. భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ప్రవచనాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వృథాను అరికట్టాలి

### ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించాలి: వెంకటయ్య యాదవ్..

**చింతపల్లి, అక్టోబరు 12 (జనంసాక్షి)**




విద్యుత్‌ను పొదుపుగా వినియోగిస్తూ వృథాను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఇడబోయిన వెంకటయ్య యాదవ్ అన్నారు. అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆఫ్ చేయాలని సూచించారు. విద్యుత్ ఆదా చేసే ఎల్ఈడీ బల్బులను వినియోగించాలని కోరారు. విద్యుత్ పొదుపుతో ఖర్చులు తగ్గడమే కాకుండా వనరులను సమర్థంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్రజలంతా విద్యుత్ పొదుపును దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు....

# నమ్మకమైన సేవలతోనే ప్రత్యేక గుర్తింపు

## డైమండ్ జ్యూయలర్స్ నందు డైమండ్ మేళా



**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి సర్వీస్ రోడ్ లో సీఎంఆర్ షాపింగ్ మాల్ సమీపంలోని డైమండ్ జ్యూయలర్స్ నందు రెండు రోజుల పాటు నిర్వహించిన డైమండ్స్ మేళాకు సోమవారం మున్సిపల్ చైర్మన్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డైమండ్ జ్యువెలర్స్ నందు దసరా పండుగ సందర్భంగా ఇస్తున్న ప్రత్యేక డిస్కౌంట్లతో ప్రత్యేక ఆభరణాలు స్టాక్ వచ్చిందని తెలిపారు. ఈ అవకాశాన్ని కస్టమర్లు వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం డైమండ్ జ్యూయలర్స్ నిర్వాహకులు తెడ్ల పురుషోత్తం, పొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా రెండు రోజుల పాటు డైమండ్స్ మేళా నిర్వహించామని అన్నారు. వినియోగదారుల నుండి మంచి స్పందన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## టీచర్ ప్రీమియర్ లీగ్ లో రన్నరప్ గా నిలిచిన సూర్యాపేట టీమ్

**సూర్యాపేట (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన టీచర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో ప్లే ఫర్ ఓపీఎస్ నినాదంతో పాల్గొని రన్నరప్ గా నిలిచిన సూర్యాపేట టీమ్ సభ్యులను టీఎస్ సీపీఎస్ఈయు జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్ కుమార్ సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన సూర్యాపేట టీమ్ కెప్టెన్ నారాయణ సతీష్ కుమార్ తో పాటు టీమ్ సభ్యులను సన్మానించి అభినందనలు తెలిపారు. వచ్చే నెలలో హైదరాబాద్ లో జరిగే పోటీలలో విజయ సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు వీరారెడ్డి, బ్రహ్మం, బుల్లయ్య, సిద్ధు, బాలరాజు, రియాజ్, ఎర్రమళ్ళ శ్రీను లింగరాజు,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు కోల్పోయిన కిష్టయ్యకు రూ.50 వేల సాయం

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 12 (జనం సాక్షి):**
జూలూరు గ్రామ పరిధిలోని అలీనగర్ కు చెందిన బాలమోని కిష్టయ్య కుటుంబాన్ని రాష్ట్ర గొల్ల కురుమ సంఘం అధ్యక్షుడు క్యామ మల్లేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. రైలు ప్రమాదంలో 350కు పైగా గొర్రెలు మృతి చెందడంతో నష్టపోయిన కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని క్యామ మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, యాదవ సంఘం నాయకుడు అయోధ్య తదితరులు పాల్గొన్నారు.



## వారసత్వ ఇల్లు కూలిపాయే ఇందిరమ్మ ఇల్లు రాకపాయె ఇల్లు మంజూరు చేయాలని ప్రజావాణిలో వినతి..

చిలుకూరు, అక్టోబర్ 12 (జనంసాక్షి): మండలంలోని దూదియాతండా గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బాణోతు శ్రీను తండ్రి లచ్చు మట్టి ఇల్లు భారీ వర్షాలకు కూలిపోవడంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. శ్రీను తెలిపిన వివరాల ప్రకారం.. తాను వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నానని, తనకు ఎలాంటి సొంత ఆస్తులు లేవని పేర్కొన్నారు. తన తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఇల్లు భారీ వర్షాల కారణంగా 2016లో కూలిపోయిందని తెలిపారు. నాకు పక్షవాతం రావడంతో సొంతంగా ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేక ఇతరుల ఇంట్లో నివసిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేసుకున్నానని, తొలుత అధికారులు తన పేరును ఎల్1 లో నమోదు చేసినప్పటికీ, అనంతరం జాబితా నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం లభించలేదని తెలిపారు. తన కుటుంబ ఆర్థిక పరిస్థితిని, నివాస సమస్యను పరిగణనలోకి తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో తన పేరును చేర్చి ఇల్లు మంజూరు చేయాలని కోరాడు.



## వైభవంగా ధ్వజస్తంభం, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

### ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి : మాజీ సర్పంచ్ జితేందర్‌రెడ్డి

చింతపల్లి, అక్టోబర్ 12(జనంసాక్షి) చింతపల్లి మండలం తీదేడు (వెంకటంపేట) గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, కవిత దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు భక్తులు పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భగవంతుడిని కోరుకున్నట్లు జితేందర్‌రెడ్డి తెలిపారు. ధ్వజస్తంభం వద్ద ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి విగ్రహాన్ని సొనగంటి కృష్ణమాచారి, నాగమణి దంపతులు బహూకరించారు. అనంతరం ఆలయం ఎదుట మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానానికి కాయితి జితేందర్‌రెడ్డి, కవిత, దొబ్బల రామచంద్రమోహన్, రోజా దంపతులు సహకరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఉలుపాల స్వప్న, శేఖర్‌రెడ్డి దంపతులు, ఉపసర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ధరణిపతి రమణారావు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, గ్రామ పెద్దలు, భక్తులు, దాతలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వృత్తి విద్య కోర్సులలో ఉపాధి అవకాశాలు ఎక్కువ

### ప్రధానోపాధ్యాయులు కె. వీరబాబు




మునగాల, అక్టోబర్ 12 (జనంసాక్షి): పీఎంశ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న వృత్తి విద్య కోర్సులలో ఉపాధి అవకాశాలు ఎక్కువ అని ప్రధానోపాధ్యాయులు కె. వీరబాబు అన్నారు. విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో వృత్తి విద్య ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు..ఈ సందర్భంగా విద్యార్థులకు ఐటీ/ఐటీఈఎస్ , హెల్త్ కేర్ అనే రెండు ప్రధాన ట్రేడ్స్‌లో శిక్షణ, అవగాహన కల్పించారు. ఐటీ/ఐటీఈఎస్ ద్వారా విద్యార్థులకు సమాచార సాంకేతిక పరిజ్ఞానం, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ సేవలు, డేటా నిర్వహణ, కార్యాలయ విధానాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతిక రంగంలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి వివరించారు. హెల్త్ కేర్ లో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య సంరక్షణ ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, ప్రాథమిక ఆరోగ్య అవగాహన, రోగుల పట్ల సేవాభావం, ఆరోగ్య రంగంలో పాటించాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వైద్య, ఆరోగ్య రంగాల్లో ఉన్న వివిధ వృత్తులు మరియు ఉపాధి అవకాశాలను వివరించారు. ఈ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పుస్తక పరిజ్ఞానంతో పాటు ఆచరణాత్మక అనుభవాన్ని పొందేందుకు, వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైన అవగాహన పెంపొందించుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె. వీరబాబు మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలను కూడా అలవర్చుకోవాలని, ఇలాంటి ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను కల్పించడంలో పీఎం శ్రీ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

## పట్టణ ప్రజలకు మెరుగైన వసతులను కల్పించడమే లక్ష్యం



సూర్యాపేట (జనంసాక్షి): సూర్యాపేట పట్టణంలోని 15వ వార్డులో రూ.5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఏఐసీసీ సభ్యులు, ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, తెలంగాణ వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ , మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మది, డీసీసీ అధ్యక్షులుగుడిపాటి నర్సయ్య మున్సిపల్ కౌన్సిలర్ పిల్లల భవాని రమేష్ నాయుడుతో సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు కల్పించి, పట్టణ అభివృద్ధికి కృషి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, పాలగాని కృష్ణ, వీరన్న నాయక్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, ధర్మానాయక్, యాట ఉపేందర్, తండు శ్రీనివాస్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

### రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

జనంసాక్షి ఆత్మకూర్ (ఎం) అక్టోబర్ (12) ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగుల నమోదు, మందుల లభ్యత, వైద్య పరీక్షలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చికిత్సలు అందేలా చూడాలని సూచించారు. అనంతరం రోగులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ సిబ్బంది హాజరు వివరాలను అటెండెన్స్ రిజిస్టర్ ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి వేడుకలు.. తొలి పూజలో ప్రముఖులు

### ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తిరుమల గ్రూపు ఆధ్వర్యంలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



చౌటుప్పల్ , అక్టోబర్ 12 (జనంసాక్షి) ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్రంలోని తిరుమల గ్రూపు ఆధ్వర్యంలో 'దేవీ శరన్నవరాత్రి' ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి పూజ ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ సలహాదారులు శ్రీ కౌటికె విఠల్, కావ్య దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్సీ శ్రీ బొగ్గారపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, మాజీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఐవీఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర సా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ చకిలం రమణయ్య, సీనియర్ సిటిజన్ ఫోరం తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి శ్రీ సింగిరికొండ నరసింహ, సీనియర్ సిటిజన్ ఫోరం తెలంగాణ రాష్ట్ర మాజీ కోశాధ్యక్షుడు, ప్రాజెక్టు చైర్మన్ శ్రీ శ్రీకాకుళపు చలపతిరావు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జాతీయ న్యాయ సలహాదారు, ఏబీవీపీ హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీ మధుపల్లి రవి గుప్తా, శ్రీ కొండూరు శ్రీనివాస్, షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దిల్సుఖ్‌నగర్ మాజీ చైర్మన్ శ్రీ పూర నరసింహ, శ్రీ కర్నాటి వెంకటేశ్వర్లు, కైలాస శ్రీనివాస్, ఐ వి ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వాసవి మాత మందిర ఉపాధ్యక్షులు శ్రీ శంభు పండయ్య తదితరులు పాల్గొన్నారు.. షిరిడీ తులసి భవన్‌కు చెందిన పలువురు ట్రస్టీలు పాల్గొన్నారు.

# ఎల్. నీ. ఓ విపత్కర కరువు పరిస్థితులపై రైతులకు పగిడిమర్రి గ్రామంలో అవగాహన సమావేశం

## మంత్రులు జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ



కనగల్లు, అక్టోబర్ 12 (జనం సాక్షి) ఎల్. నీ. ఓ. విపత్కర కరువు పరిస్థితులు కొనసాగుతున్న వేల నీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తమై ముందస్తు చర్యలు తీసుకోవాలని డిపుటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను సమన్వయపరుస్తూ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మండలంలోని పగిడిమర్రి గ్రామ రైతు వేదికలో క్లస్టర్ రైతులతో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఎల్. నీ. ఓ. ప్రభావం తీవ్రంగా ఉందని నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉన్నందున రైతులు నీటి ఆధారిత పంటలను వెయ్యవద్దని, ఆరుతడి పంటలను వేసుకోవాలని సూచించారు. నీటిని వృధా చేయ కుండా పొదుపుగా వాడుకోవాలని, ఈ ప్రభావం 2027 వరకు ఉండవచ్చునని వాతావరణ శాఖ ఇప్పటికే ముందస్తు హెచ్చరికలు చేస్తుందని ఇలాంటి విపత్కర పరిస్థితు లను అధిగమించేందుకు అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. తక్కువ నీటితో తక్కువ సమయంలో చేతికొచ్చే పెసర్లు, మొక్కజొన్న, మినుములు, లాంటి చిరుధాన్యాల పంటలను వేయాలని కలెక్టర్ తెలిపారు. వచ్చే జూన్ జూలై వరకు నీటి లభ్యతను పొదుపుగా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, వెటర్నరీ జిల్లా అధికారి రమేష్,, ఏడిఏ నూతన్ కుమార్ ఆత్మ చైర్మన్ గోలి జగాల్ రెడ్డి, విద్యుత్ ఎస్ ఈ శ్రీనివాసులు మిషన్ భగీరథ జిల్లా అధికారి సంపత్, తహసిల్దార్ బి పద్మ, పగిడిమర్రి సర్పంచ్ నాగవెల్లి నాగమణి సైదులు, ఎంపీడీవో ఏ వేద రక్షిత, మండల వ్యవసాయ అధికారి బి అమరేందర్ గౌడ్, విద్యుత్ ఏఈ సుధాకర్, ఏ ఆర్ ఐ మర్రి యాదగిరి,ఆర్డబ్ల్యూసీ ఏ. ఇ. షఫీ , సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఓర్సు పెంటయ్య, పగిడిమర్రి క్లస్టర్ ఏఈఓ కీర్తన, లింగాల గూడెం సర్పంచ్ కదిరి సైదులు, దోరేపల్లి సర్పంచ్ బక్క ఎల్లమ్మ, మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, అద్దంకి రవీందర్, రైతు సంఘాల ప్రతినిధులు, వార్డు సభ్యులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

గుర్రంపోడు అక్టోబర్ 12, (జనంసాక్షి): గుర్రంపోడు మండలం, కొప్పవల్లి గ్రామానికి చెందిన బొద్దుపల్లి పార్వతమ్మ గారు ఇటీవల మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ, మాజీ ఎంపీపీ సామల బొజ్జయ్య, సర్పంచ్ చెవ్వు రమేష్, మాజీ సర్పంచ్ కామల్ల నరసింహ, ఉపేందర్ రెడ్డి, పిఏస్ ఎస్ఎస్ వైస్ చైర్మన్ కవెలకన్న గౌడ్,కామల్ల రాములు, వెలుగు శంకర్,దోటి గణేష్, ఉప సర్పంచ్ పర్సనబోయిన వెంకన్న పర్వత్ రెడ్డి, కొండపల్లి గిరి, పంగ పరమేష్, రవీందర్ రెడ్డి, కుందారపు గిరి,కట్టబోయిన రాంబాబు, సంకటగిరి, వెంకటయ్య, పగిళ్ల భాస్కర్, మామిడి శేఖర్, రమేష్, బొల్లం నరసింహ, బొల్లం నరేష్, నాగరాజు, సుధాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



సూర్యాపేట (జనంసాక్షి): ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని పూల సెంటర్ సమీపంలోని యువరాజ్ జెంట్స్ షో రూమ్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ భావన దయా బెస్ట్ షుగర్ ఫ్రీ రైస్ స్టోర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.షుగర్ ఉన్నవారు తినడానికి అనుకూలమైన షుగర్ ఫ్రీ రైస్ ను అందుబాటులో తీసుకురావడం అభినందనీయమని అన్నారు.అనంతరం ప్రొప్రైటర్ రాచర్ల చిరంజీవి మాట్లాడుతూ షుగర్ ఫ్రీ రైస్ మధుమేహం ఉన్నవారికి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించేందుకు సహాయపడుతుందని అన్నారు.గుండె ఆరోగ్యానికి, శరీరానికి కావాల్సిన శక్తిని స్థిరంగా అందిస్తుందని తెలిపారు.ఈ బియ్యాన్ని వినియోగించడం వల్ల బరువు నియంత్రణతో పాటు పోషకాలు లభిస్తాయని అన్నారు.సూర్యాపేట పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు తమ సేవలను వినియోగించుకుని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీవుల్లా, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, రాచర్ల కమలాకర్, నాయకులు పోలగాని కృష్ణ, తండు శ్రీనివాస్, బిక్కుమల్ల కృష్ణ,రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, యాదగిరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జనరేటర్‌తో పంటలకు నీరు పెడుతున్నకౌలు రైతు - అల్లి వీరబాబు

చిలుకూరు, అక్టోబర్ 12 (జనంసాక్షి): చిలుకూరు మండలం కేంద్రంలో జానకినగర్ పీడర్ పరిధిలో వ్యవసాయ విద్యుత్ సరఫరా సమయాన్ని పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. చిలుకూరు గ్రామానికి చెందిన కౌలు రైతు అల్లి వీరబాబు వ్యవసాయ భూమికి నీరు అందించేందుకు విద్యుత్ లేక జనరేటర్ సాయంతో మోటారును నడిపి పంటలకు సాగునీరు అందించాల్సి వస్తోందని అన్నారు. ప్రస్తుతం రోజుకు కేవలం ఏడు గంటలపాటు మాత్రమే విద్యుత్ అందుతుండటంతో పంటలకు దీంతో డీజిల్, జనరేటర్ అద్దె తదితర ఖర్చులు పెరిగి వ్యవసాయంపై అదనపు ఆర్థిక భారం పడుతోందని అన్నారు. కనీసం 12 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయాలని ఇప్పటికే సాగు ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు జనరేటర్ల విని యోగం మరింత భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఏఈ స్పందించి చర్యలు తీసుకోవాలి..**

చిలుకూరు ప్రాంతంలోని వ్యవసాయ విద్యుత్ సరఫరా సమస్యను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం అందుతున్న ఏడు గంటల సరఫరాకు అదనంగా మరో ఐదు గంటలు పెంచి, రోజుకు కనీసం 12 గంటలపాటు విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈకి విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



# పట్టభద్రులంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పిలుపు

## ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు అవగాహన సదస్సు



మాడుగులపల్లి అక్టోబర్ 12 (జనంసాక్షి): అర్హులైన పట్టభద్రులంతా తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పిలుపునిచ్చారు మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో సోమవారం ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు వెంటనే తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అవగాహన సదస్సు అనంతరం, ఇటీవల జరిగిన ఓ ఘటనలో గాయపడిన గ్రామానికి చెందిన పోతేపాక సాయికుమార్ నివాసానికి సిద్ధార్థ వెళ్లారు సాయికుమార్‌ను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు బాధితుడికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, స్థానిక సర్పంచ్ నకిరేకంటి ప్రసన్న రాబర్ట్, మిర్యాలగూడ బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎర్రమంట్ల దినేష్, ఉప సర్పంచ్ మస్తాన్ అలీ, మాజీ ఎంపీటీసీ పుట్ట పద్మ, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రామస్వామి, బొబ్బిలి శ్రీనివాస్ యాదవ్, లక్ష్మయ్య, శ్రీను, కర్ర శ్రీనివాస్ రెడ్డి, మైమూద్, ఎలుగూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ దేవి అలంకరణలో దుర్గమ్మ



రామన్నపేట అక్టోబర్ 12 (జనంసాక్షి): రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో సోమవారం శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో దసరా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గణపతి పూజ, నవగ్రహ పూజ, హోమం నిర్వహించారు. సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు రాపోలు షణ్ముఖం ధర్మపత్ని శిరోమణి గాయత్రీ దేవి అలంకరణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు రాపోలు రమేష్ ఆలయ ప్రధాన అర్చకులు జిల్లా అంజయ్య పురోహితులు గోపాలచార్యులు, అప్పం రాము లు శాస్త్రి, చిన్నోజ్ సత్యనారాయణ, జిల్లా సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 170 ఎకరాల భూదాన్ భూముల

# స్వాధీనం కోసం సర్వే



మేళ్లచెరువు జనం సాక్షి : సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్ ఆదేశాల మేరకు మేళ్లచెరువు రెవెన్యూ సర్వేనెంబర్ 1057 లో గల 170 ఎకరాల భూదాన్ భూముల స్వాధీన ప్రక్రియ సోమవారం మొదలైంది.అయితే రైతులందరూ ఈ సర్వేలో పాల్గొనాలని నోటీసులు జారీ చేసిన రెవెన్యూ అధికారులు మాత్రం మధ్యాహ్నం12 గంటలకు వచ్చారు. మధ్యాహ్నం 2గంటలకు బాటపట్టారు. సర్వే కోసం అందుబాటులో ఉండాలని 274 మంది రైతులకు నోటీసులు జారీ చేసిన రెవెన్యూ అధికారులు ఉదయం 10 గంటలకు వస్తారని రైతులు భావించగా రైతులందరూ పనులు మానుకొని భూముల వద్ద అధికారులు రాక కోసం వేచి ఉన్నారు. కానీ సర్వే టీం మాత్రం అలా వచ్చి.. ఇలా వెళ్లారు. సీపీఎల్ ఉత్తర్వుల అమలు కోసం భూదాన్ భూముల స్వాధీనం పేరిట నోటీసులు జారీచేసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.భూదాన్ భూముల కబ్జా వివాదం ఏళ్ల తరబడి నడుస్తుండటం, మైహోమ్ రామేశ్వరరావు భూదాన్ భూములను ఆక్రమించడం, సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించడం, రెవెన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్ ఆ భూదాన్ భూముల స్వాధీనానికి ఆదేశాలు జారీ చేయడంతో 170 ఎకరాల భూదాన్ భూములను కబ్జాదారుల నుండి స్వాధీనం చేసుకోవడం అంశంపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో పరిశ్రమకు చెందిన అనుచరులు ఆందోళనకు దిగుతారన్న ముందస్తు సమాచారంతో పెద్దఎత్తున పోలీసులు మోహరించారు. సర్వే జరిగిన రెండు గంటలు కూడా పోలీస్ బందోబస్తు నడుమ వీడియో రికార్డింగ్ తో సర్వే నిర్వహించారు. సర్వేలో మరో తెలుగు తాసిల్దార్ సుధారాణి మేళ్లచెరువు మటంపల్లి సర్వేయర్లు సత్యనారాయణ, సమీర్ మేళ్లచెరువు ఆర్ఐ మోసిన్ బాబా జిపిఓ రవి, మేళ్లచెరువు ఎస్సై నవీన్ కుమార్, ఎస్ బి ఎస్సై రాంబాబు డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది, రైతులు మైహోమ్ సిమెంట్స్ యాజమాన్యం కీర్తి సిమెంట్ యాజమాన్యం పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు ఒక ఆయుధం




అనంతగిరి,( జనంసాక్షి) వరంగల్?నల్గొండ?ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటు నమోదు ప్రాధాన్యతను వివరించేందుకు కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అనంతగిరి మండలం చనుపల్లి గ్రామంలో మండల నాయకులతో కలిసి ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదు చేయించే బాధ్యతను నాయకులు అందరూ సమన్వయంతో చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హత కలిగిన పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని నాయకులకు సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని నిర్ణయించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించే విధంగా

- రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార పార్టీకి గుణపాఠం తప్పదు
- పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియపై దృష్టి సారించాలి
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించి పట్టభద్రులకు ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేస్తూ, అవసరమైన సమాచారాన్ని అందించాలని సూచించారు. పార్టీ నాయకులు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని, ప్రతి అర్హుడిని ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. పట్టభద్రుల సమస్యలు, వారి హక్కులు, ప్రజాస్వామ్య ప్రక్రియలో వారి భాగస్వామ్యం వంటి అంశాలపై కూడా విస్తృతంగా అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు.




## వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా త్రిబుల్ ఆర్ రెస్టారెంట్ & హోటల్ ప్రారంభం

చౌటుప్పల్ అక్టోబర్ 12 (జనంసాక్షి) వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా రుచికరమైన శాకాహార మాంసాహార ఆహార పదార్థాలు అందించడానికి త్రిబుల్ ఆర్ రెస్టారెంట్ అండ్ హోటల్ ప్రాధాన్యత ఇస్తుందని హోటల్ నిర్వాహకులు గోపి మహేష్, గోపి కిరణ్, బండిగారి రాజలింగం తెలిపారు. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం సమీపం హైదరాబాద్ వైపు రోడ్డులో భారీ త్రిబుల్ ఆర్ రెస్టారెంట్ అండ్ హోటల్ ను సోమవారం ప్రముఖ పారిశ్రామికవేత్త రిక్కల గోపాల్ రెడ్డి తన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యజమానులు మాట్లాడుతూ.. దినదిన అభివృద్ధి చెందుతున్న కొయ్యలగూడెం జాతీయ రహదారిపై మంచి హోటల్ రెస్టారెంట్ స్థాపించడం జరిగిందని పేర్కొన్నారు. ఎంతో అనుభవజ్ఞులైన వంట మాస్టర్ , స్టార్ హోటల్ ను తలపించేలా డైనింగ్ హాల్స్, విశాలమైన పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుటుంబ సమేతంగా భోజనం చేసే విధంగా విశాలమైన హాళ్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్టార్ హోటల్ మాదిరిగా ఉన్న త్రిబుల్ ఆర్ లో సాధారణ హోటల్ ధరల్లోనే టిఫిన్స్, భోజనాలు అన్ని రకాల ఆహార పదార్థాలు అందిస్తామని తెలిపారు. నూతన హోటల్ యజమాన్యం ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



# పేద కుటుంబాలకు రేషన్ స్మార్ట్ కార్డులు శ్రీరామరక్ష



తిరుమలగిరి (సాగర్), అక్టోబర్ 12 (జనంసాక్షి): మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పేద కుటుంబాలకు రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సలహాదారుడు పగడాల సైదులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పగడాల సైదులు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి రేషన్ స్మార్ట్ కార్డు ఎంతో ముఖ్యమని, పేదలకు ఇది శ్రీరామరక్ష వంటిదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఆహార భద్రత కార్డు ఎంతో అవసరమని తెలిపారు. రేషన్ స్మార్ట్ కార్డు ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే సన్నబియ్యంతో పాటు చౌకధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓ వీరస్వామి, ఉపసర్పంచ్ ఇరిగి తిరుపతమ్మ, శ్రీను, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు పిట్టల కృష్ణ, వార్డు సభ్యులు పసుపులేటి కృష్ణ, శాగం రాంరెడ్డి, సత్రశాల వెంకటయ్య, సౌందర్య సతీష్, అనుముల అంజి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల మోదును

# వేగవంతం చేయాలి

### మాజీ సర్పంచ్ గడ్డం కరుణాకర్ రెడ్డి



మాడుగులపల్లి అక్టోబర్ 12 (జనంసాక్షి): పట్టభద్రుల ఎమ్మెల్సీ (గ్రాడ్యుయేట్) ఎన్నికల నేపథ్యంలో మండలంలో అర్హులైన పట్టభద్రులందరి చేత ఎమ్మెల్సీ ఓట్లను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయించేందుకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విశేష కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గడ్డం కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ప్రతి గ్రామంలో పర్యటించి, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని కలిసి వారి ఓటును ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని కోరారు బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే నిరుద్యోగులు, పట్టభద్రుల సంక్షేమానికి పెద్దపీట వేశారని ఆయన గుర్తుచేశారు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చే అభ్యర్థి విజయం సాధించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త బాధ్యతగా తీసుకుని ఓట్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, ఆ ఓట్లు బిఆర్ఎస్ పార్టీకే పడేలా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన అభ్యర్థించారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు స్పందన కరువు..

### పనిచేయని పోస్టాఫీస్ బాక్సే దిక్కు!

ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి అక్టోబర్ (12) మండల, జిల్లా స్థాయి ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదని ఆరోపిస్తూ సామాజిక కార్యకర్త జెట్ట శ్రీనివాస్ వినూత్న నిరసన చేపట్టారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పనిచేయని పోస్టాఫీస్ బాక్సులో ఫిర్యాదు వేసి తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ పరిష్కారం లభించకపోతే సామాన్య ప్రజలు ఎవరిని ఆశ్రయించాలని ఆయన ప్రశ్నించారు. ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులపై అధికారులు చర్యలు తీసుకోవడంతో పాటు, వాటి పరిష్కార స్థితిని ఫిర్యాదుదారులకు తెలియజేయాలని కోరారు. ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారం సాధ్యం కాని సందర్భాల్లో కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను వినడం, వాటికి పరిష్కారం చూపడం అధికారుల బాధ్యతని, ప్రజల గోడును పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి వ్యంగ్య నిరసనలు చేయాల్సి వస్తోందని జెట్ట శ్రీనివాస్ పేర్కొన్నారు.



# రైతులకునాణ్యమైన విద్యుత్ అందించాలి

### నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



హాలియా జనం సాక్షి అక్టోబర్ 12 వ్యవసాయానికి నిరంతరాయంగా త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్ రైతులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి త్రిపురారం మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ, నాగార్జునసాగర్ నియోజకవర్గం సమీపంలో కృష్ణా నది ప్రవహిస్తున్నప్పటికీ సాగు, తాగునీటిని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొమ్మిదిన్నరేళ్లలో సాగర్ ఎడమ కాలువ ద్వారా రెండు పంటలకు 17 సార్లు నీరు అందించామని, వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేశామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం దెబ్బతిన్నదని ఆయన ఆరోపించారు. సాగర్ జలాశయంలో 535 అడుగుల నీరు ఉన్నప్పటికీ ఎడమ కాలువకు నీరు విడుదల చేయలేదని, దీంతో ఆయకట్టులోని భూములు బీడువారిపోయాయని అన్నారు. బోర్లు, బావుల కింద పంటలు సాగు చేస్తున్న రైతులకు కూడా రోజుకు ఐదారు గంటలే విద్యుత్ అందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగిలో సాగునీరు, విద్యుత్ అందించలేమంటూ ప్రభుత్వం ప్రకటించడం రైతులను పంటలు వేయవద్దని చెప్పినట్లేనని భగత్ కుమార్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో అందిన 24 గంటల విద్యుత్ ప్రస్తుతం ఎందుకు సరఫరా కావడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లోపం వల్ల వ్యవసాయ సంక్షోభంలో పడిందని ఆరోపిస్తూ, రైతులకు నిరంతరాయంగా త్రీఫేజ్ విద్యుత్, సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గాయత్రి దేవిగా దర్శనం

హాలియా జనం సాక్షి అక్టోబర్ 12 దేవీ నవరాత్రి ఉత్సవాల్లో రెండో రోజు భాగంగా అమ్మవారు భక్తులకు గాయత్రి దేవిగా దర్శనమిచ్చారు హాలియా రామాలయంలో ఆలయ అర్చకుడు వెంకటాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో కొండూరు వెంకటేశ్వర్లు దంపతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం



**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ వారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మార్కెట్ యార్డులో విధులు నిర్వహిస్తున్న దాడువాయిలు, హమాలీలు, స్వీపర్లకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు, వ్యాపారులకు సేవలందించడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో రోజువారీ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఎండ, వానలను సైతం లెక్కచేయకుండా కష్టపడుతున్న కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతామని తెలిపారు. మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మార్కెట్ అభివృద్ధితో పాటు అక్కడ పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. కార్మికులకు అవసరమైన సహకారం అందిస్తూ, వారి అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్మికులకు యూనిఫాంల పంపిణీ చేయడం ద్వారా విధుల్లో ఏకరూపత, గుర్తింపు పెంపొందించడంతో పాటు వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ పరిధిలో రైతులు, వ్యాపారులు, కార్మికులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి.షఫీ ఉల్లా, మార్కెట్ కార్యదర్శి ఎండి ఫసియోద్దీన్, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, అడ్తి అసోసియేషన్, అపరాల అసోసియేషన్, ట్రేడర్స్ అసోసియేషన్, మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, హమాలి కార్మికులు, స్వీపర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### కోర్టు వాయిదాలకు హాజరుకాని

# హత్య కేసు నిందితుడి అరెస్ట్

**హుజూర్ నగర్, అక్టోబర్ 12 (జనంసాక్షి):** కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్న హత్య కేసు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు హుజూర్‌నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గజ్జె.చరమందరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం నేరేడుచర్ల పీఎస్ క్రైమ్ నం. 253/2023 లో నాయనమ్మను హత్య చేసిన కేసులో నిందితుడైన షేక్ సలీం పాషా (42), నేరేడుచర్ల పట్టణం, రిమాండ్ అనంతరం బెయిల్‌పై విడుదలై కోర్టు వాయిదాలకు హాజరుకావడం లేదు. దీంతో హుజూర్‌నగర్ కోర్టు అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. నిందితుడి కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో హుజూర్‌నగర్ సబ్ జైలుకు తరలించారు. కోర్టు ఆదేశాలను నిర్లక్ష్యం చేసి తప్పించుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ చరమందరాజు హెచ్చరించారు.



### తిరుమలయపాలెం మండలంలో

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

## కాంగ్రెస్ వైపు దమ్మాయిగూడెం ప్రజాప్రతినిధులు

**తిరుమలాయపాలెం 12( జనంసాక్షి)** ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండల పరిధిలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దమ్మాయిగూడెం గ్రామపంచాయతీలో ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి (ఐఖీ) పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజారంజక పాలన, దమ్మాయిగూడెం గ్రామ సర్పంచ్ వీరదాసు వినోద, ఉప సర్పంచ్ ఉన్నం రాజశేఖర్ గ్రామంలో సాగిస్తున్న మునుపెన్నడూ లేని అద్భుత అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకి చెందిన రెండవ వార్డు మెంబర్ పెంజర్ల భవాని భర్త నరేష్ ఈరోజు ఖమ్మంలోని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు. క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి సమక్షంలో నరేష్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతుండగా, ఈ కొత్త చేరికతో పార్టీ మరింత బలోపేతమై తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, స్థానికంగా ప్రజాప్రతినిధులు చేస్తున్న నిరంతర అభివృద్ధికి మద్దతుగా తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈ సందర్భంగా చేరిన నాయకులు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ రాజకీయ చేరికల కార్యక్రమంలో దమ్మాయిగూడెం ఉప సర్పంచ్ ఉన్నం రాజశేఖర్, మండల కాంగ్రెస్ ప్రముఖ నాయకులు మండడి ఇజ్రాయిల్, గ్రామానికి చెందిన పలువురు పెద్దలు, మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పరిణామంతో దమ్మాయిగూడెం పరిధిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

## నిందితుడుకి నాన్ బెయిలబుల్ వారెంట్

**నేరేడుచర్ల అక్టోబర్ 12 (జనంసాక్షి):** నాయనమ్మను హత్య చేసిన కేసులో నిందితుడు షేక్ సలీం పాషా బ/సి బడే మియా,42 సంవత్సరాలు, నేరేడుచర్ల చెందిన అతను రిమాండ్ ముగించుకొని బెయిల్ పై విడుదలైన తర్వాత అతను కోర్టు వాయిదాలకు రాకుండా తప్పించుకుని తిరుగుతున్నందున అతని పైన హుజూర్ నగర్ కోర్టు నందు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. నేరేడుచర్ల పోలీసులు అట్టి వారింటిలోని నింది తుని పట్టుకొని సోమవారం కోర్టు నందు హాజరుపరచగా న్యాయమూర్తి , అతనికి 14 రోజులు జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం ఉత్తర్వులు జారీ చేయనైనది. అట్టి నిందితుడిని హుజూర్ నగర్ సబ్ జైలుకు తరలించారు.

## వారం రోజుల్లో రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలి

### పనులు ప్రారంభించకుంటే ప్రధాన రహదారి దిగ్బంధం

### మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య హెచ్చరిక



**అశ్వాపురం అక్టోబర్ 12 (జనంసాక్షి):** మణుగూరు? కొత్తగూడెం ప్రధాన రహదారిపై మొండికుంట గ్రామ పరిధిలో ఏర్పడిన భారీ గుంతలకు వారం రోజుల్లో శాశ్వత మరమ్మతులు చేపట్టాలని మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య ఆర్అండ్‌బీ అధికారులను డిమాండ్ చేశారు. గడువులోగా పనులు ప్రారంభించకపోతే గ్రామస్తులతో కలిసి ప్రధాన రహదారిని దిగ్బంధించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ, రహదారిపై గుంతల్లో తాత్కాలికంగా మట్టి పోయడంతో భారీ వాహనాలు, ఇసుక లారీల రాకపోకల సమయంలో దుమ్ము విపరీతంగా లేస్తోందని తెలిపారు. దీంతో వాహనదారులకు దారి కనిపించక ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయని, స్థానిక ప్రజలు, దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ ట్యాంకర్‌తో నీళ్లు చల్లడం తాత్కాలిక ఉపశమనమేనని పేర్కొన్న ఆమె, నాణ్యతా ప్రమాణాలతో పూర్తిస్థాయి బీటీ రోడ్డు నిర్మించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించకపోతే గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు, ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని సర్పంచ్ మర్రి సంధ్య డిమాండ్ చేశారు.

## గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**నేరేడుచర్ల అక్టోబర్ 12 (జనంసాక్షి).** పట్టణంలోని శ్రీ విజయదుర్గ ఆలయం,అన్నపూర్ణ పరమేశ్వర ఆలయంలో దేవీ నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండో రోజు అమ్మవారు గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. ఆలయ పూజారులు ములుగు శ్రీనివాసాచార్యులు,ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు. నేరేడుచర్ల పట్టణంతో పాటు మండలంలోని పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అందజేసిన తీర్థప్రసాదాలను స్వీకరించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా,అమ్మవారి దర్శనంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

### వాసవి మాత ఆలయంలో

# వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

### గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన వాసవి మాత

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 12 (జనంసాక్షి):** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక సాగర్ రోడ్డులోని వాసవి మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో రెండో రోజైన సోమవారం వాసవి మాత గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు ఆర్థికంగా సహకరించిన దాతలను ఆర్యవైశ్య కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పూరె జనార్దన్, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్త వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దొడ్డి సుధాకర్, రాచమల్ల నరసింహ, ముచ్చర్ల కర్ణాకర్, మాధవి, అమ్మనబోయిన యాదయ్య, శ్రీదేవి, బోనగిరి వెంకటేశ్వర్లు, శాంతి, పూజారి పవన్ కుమార్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దరావుపల్లిలో కుర్మ సంఘం నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా మోటె రమేష్ కుర్మ

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 12 (జనంసాక్షి):** మండలంలోని పెద్దరావుపల్లి గ్రామంలో సర్పంచ్ మోటె బాలకృష్ణ ఆధ్వర్యంలో కుర్మ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోటె రమేష్ కుర్మ, ఉపాధ్యక్షులుగా మోటె రాజు కుర్మ, మోటె బాల మహంకాళి కుర్మ, చేగూరి ప్రభాకర్ కుర్మ, కార్యదర్శిగా బుడిగె అంజనేయులు కుర్మ, కోశాధికారిగా మోటె పాండు కుర్మ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా పోలెమోని విజయ కుమార్ యాదవ్, మోటె బాలకృష్ణ కుర్మ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మోటె పర్వతాలు కుర్మ, మోటె పాండు కుర్మ, మోటె శేఖర్ కుర్మ, మోటె నర్సింహ్మా కుర్మ, మోటె శంకరయ్య కుర్మ, మోటె కుమార్ కుర్మ, బుడిగె గణేష్ కుర్మ, మోటె నాగరాజు కుర్మ, గుల్లం బాలయ్య కుర్మ, పోలెమోని చంద్రయ్య యాదవ్, మోటె జంగయ్య కుర్మ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద కుర్మ మోటె కిష్టయ్య కుర్మ, సెలవోజీ గుల్లం అయిలయ్య కుర్మ తదితరులు పాల్గొన్నారు.



# శివాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం , అక్టోబర్ 12 (జనంసాక్షి)**
బతుకమ్మ సంబరాల లో భాగంగా, ఖమ్మం బ్రాహ్మణ బజార్లోని శివాలయ ప్రాంగణంలో మహిళలంతా , భక్తిశ్రద్ధలతో లలితా సహస్రనామ పారాయణం, ఆ తర్వాత బతుకమ్మ పాటలు పాడి, ప్రకృతి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమం లో పద్మ, వరలక్ష్మి,, కళ్యాణి, భవాని, వరలక్ష్మి, నాగలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ, పీజీ ప్రవేశాలకు రేపే చివరి గడువు!

**- అక్టోబర్ 13లోగా దరఖాస్తు చేసుకోవాలి**



**భద్రాచలం అక్టోబర్ 12 (జనంసాక్షి)**
డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ, పీజీ కోర్సుల్లో నూతన ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులకు అక్టోబర్ 13 చివరి తేదీ అని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. జాన్ మిల్టన్ తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఆసక్తి గల విద్యార్థులు మంగళవారం లోగా ప్రవేశ రుసుము చెల్లించి, దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఉన్నత విద్యను కొనసాగించాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధ్యయన కేంద్ర సమన్వయకర్త కిరణ్ కుమార్ కోరారు. మరిన్ని వివరాలకు **సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 6301775925, 7382929639, 9949581467 నంబర్లను సంప్రదించాలని కోరారు.**

# ఎదులాపురం అభివృద్ధికి పెద్దపీట

**○మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి**

**○వరంగల్ బైపాస్ రోడ్డులో ఈ-స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన**



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 12 (జనంసాక్షి) :** ఎదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టి, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి తెలిపారు.సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ బైపాస్ రోడ్డులో నూతనంగా నిర్మించనున్న ఈ–స్టేషన్‌కు ఆయన శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతోపాటు ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఎదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత నిర్వాహకులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ఈ–స్టేషన్ నిర్వాహకులు కనకమేడల గోపాలకృష్ణ,జక్కంపూడి రాము, కౌన్సిలర్లు వెంపటి ఉమా వెంకన్న, బానోత్ దివ్య, కాంగ్రెస్ నాయకులు గణపారపు వీరన్న, వెంపటి సురేష్, రామిశెట్టి రమేష్, వెంపటి రవి, చీకటి శ్రీను, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**మేదరమెట్ల వెంకటేశ్వరరావు**

**మునగాల, అక్టోబర్ 12(జనంసాక్షి):**
తీవ్రమైన వర్ష ప్రభావం వల్ల వేసిన పంటలు ఎండిపోయి బోర్లు, బావుల కింద పెట్టిన పంటకు సరైన విద్యుత్తు అందక పంటలన్నీ ఎండి పోతున్నాయని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం తిమ్మారెడ్డిగూడెం గ్రామ రైతులతో కలిసి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చుట్టుపక్క గ్రామాలలో బావులు, బోర్ల కింద వేసిన వరి చిరుపొట్ట దశకు వచ్చిందని, ఈ సమయంలో కరెంటు కోత వల్ల వరి పొలాలు ఎండిపోతున్నా గాని ప్రభుత్వ యంత్రాంగం కనీసం పట్టించుకోవడం లేదని, యుద్ధప్రాతిపదికన కరువు సహాయక చర్యలు చేపట్టాలని మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుశ్రీలు పంట కొరకు పెట్టిన పెట్టుబడి వెళ్లే పరిస్థితి లేక అప్పుల పాలు అయ్యే పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వాలని, ఎండిపోతున్న పంటలను రక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంట పొలాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని వారన్నారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని, వెంటనే రెవిన్యూ వ్యవసాయ అధికారులు సర్వే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో తిమ్మారెడ్డి పిచ్చిరెడ్డి, ఎర్ర ఉపేందర్ రెడ్డి, ఏసి రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ శాఖ ద్వారా ఆర్థిక భరోసా

**ఆర్‌పీఎల్ఐ బీమా క్లెయిమ్ కింద బాధిత కుటుంబానికి రూ.1,23,323 లు అందజేత..**



**పెనుబల్లి, అక్టోబర్ 12(జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన ఉప్పు వెంకట నరసమ్మ గత నాలుగు సంవత్సరాలుగా పోస్టాఫీస్‌లో రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్ పి ఎల్ ఐ) పథకం కింద నెలకు రూ.670 చొప్పున ప్రీమియం చెల్లిస్తున్నారు. అయితే, దురదృష్టవశాత్తు ఆమె అకాల మరణం చెందడంతో, పోస్టల్ శాఖ నిబంధనల ప్రకారం ఆమెకు సంబంధించిన బీమా క్లెయిమ్ ప్రక్రియ పూర్తిచేశారు. ఈ క్రమంలో ఆమె చెల్లించిన మొత్తంతో పాటు బీమా క్లెయిమ్ కలిపి మొత్తం రూ. 1,23,323 లు పోస్టల్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు గ్రామ పెద్ద దొంతు మాధవ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బయ్యన్నగూడెం పోస్ట్‌మాస్టర్ షేక్ ఆషిక్ మాట్లాడుతూ..గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పోస్టల్ శాఖ అందిస్తున్న వివిధ పొదుపు, బీమా పథకాల గురించి తెలుసుకోవాలని సూచించారు. తమ కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తగిన బీమా పథకాలను ఎంపిక చేసుకోవాలని, పోస్టల్ శాఖ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో పోస్టల్ బీమా పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

# టీటీడీ చైర్మన్‌కు ఘన స్వాగతం.. సన్మానం..

**✧ శ్రీవారి ఆలయంతోపాటు కల్యాణ మండపాన్నీ అభివృద్ధి చేయాలి..**

**✧ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు విజ్ఞప్తి..**

**ఖమ్మం, అక్టోబరు 12, (జనంసాక్షి):**
ఖమ్మం జిల్లాకు విచ్చేసిన తిరుమల తిరుపతి దేవస్థానాల పాలకమండలి చైర్మన్ బీఆర్ నాయుడికి బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అభినందనలు తెలియజేసి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ను సన్మానించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంతోపాటు, నగరంలోని పాత టీటీడీ కల్యాణ మండపం అభివృద్ధిపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ మేరకు పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని చైర్మన్‌కు అందజేశారు. ఖమ్మం నగరంలోని అల్లీపురం ప్రాంతంలో టీటీడీ ఆధ్వర్యంలో నూతన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో నగరంలోని పాత టీటీడీ కల్యాణ మండపం పరిస్థితిని నెల్లూరి కోటేశ్వరరావు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కల్యాణ మండపం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నం దున దాని అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

**ఆధునిక వసతులతో అభివృద్ధి చేయాలి**

కల్యాణ మండపానికి అవసరమైన నిధులు కేటాయించి, భవనాన్ని ఆధునిక వసతులతో పునరుద్ధరించాలని కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. వివాహాలు, ఇతర శుభకార్యాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు స్థానిక ప్రజలకు ఈ మండపం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. భవనాన్ని ఆధునికీకరించి, అవసరమైన సౌకర్యాలు కల్పిస్తే ప్రజలకు అందుబాటులో ఉండటంతోపాటు టీటీడీ ఆస్తి సద్వినియోగమవుతుందని వివరించారు.కల్యాణ మండపానికి సంబంధించిన భూమిలో కొంతభాగాన్ని ఆక్రమించి కొందరు వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తు న్నారన్న ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరిపించాలని కోటేశ్వరరావు కోరారు. సంబంధిత భూములకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ ఆస్తులకు రక్షణ కల్పిస్తూ, ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.



**ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలి**

ఖమ్మం నగరంలో నూతన శ్రీవారి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో, ఇప్పటికే ఉన్న టీటీడీ ఆస్తుల అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. పాత కల్యాణ మండపాన్ని పునరుద్ధరించడంతోపాటు, దాని భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టడం ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. తాను సమర్పించిన వినతిపత్రంలోని అంశాలపై టీటీడీ యంత్రాంగం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్ , జిల్లా ఉపాధ్యక్షులు వీరెల్లి రాజేష్ , భద్రం ,అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మోర్చా అధ్యక్షులు ఆర్ వి ఎస్ యాదవ్ , మంద సరస్వతి ,శాసనాల సాయిరాం, కొనతం లక్ష్మీనారాయణ ,శ్రీరామనేని మనీ, మారుతి వీరభద్ర ప్రసాద్ లక్ష్మీరెడ్డి గాడిలా నరేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మానికి కలియుగ

# వైకుంఠ శోభ



- శ్రీవారి ఆలయానికి వైభవంగా భూమిపూజ.. శంకుస్థాపన - ధర్మమార్గంలో నడవాలి..
- కులమతాలకు అతీతంగా మానవత్వాన్ని చాటాలి: త్రిదండి చిన్నజీయర్ స్వామి
- ప్రతి భక్తుడూ ఆలయ నిర్మాణంలో భాగస్వామి కావాలి.. ఒక ఇటుక ఇచ్చినా అదే మహాభాగ్యం
- ఖమ్మంలో శ్రీవారి ఆలయ సాకారానికి మంత్రి తుమ్మల కృషి కీలకం: టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు
- ఆలయ నిర్మాణానికి రూ.1.46 కోట్ల విరాళాల ప్రకటన.. ఏడాదిలో ఐదు వేల ఆలయాల నిర్మాణమే లక్ష్యం

**ఖమ్మం, ఖమ్మం కార్పొరేషన్,అక్టోబరు 12,(జనంసాక్షి) :** ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లేలా.. భక్తిభావ తరంగాలు వెల్లివిరిసేలా.. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్యసన్నిధి ఖమ్మం గడ్డపై కొలువుదీరేందుకు తొలి అడుగు పడింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని కొత్తగూడెం అల్లీపురంలో నిర్మించనున్న శ్రీవారి ఆలయానికి సోమ వారం వేదమంత్రోచ్చారణలు, హోమాలు, పూజా కార్య క్రమాల నడుమ వైభవంగా భూమిపూజ, శంకుస్థాపన నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి, టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్ తదితరులు ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు గోవింద నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పరవశింపజేశారు. ఖమ్మం ప్రాంతానికి శ్రీవారి ఆలయం ఆధ్యాత్మిక శోభను తీసుకురావడమే కాకుండా.. ధర్మం, భక్తి, మానవత్వం, సమైక్యతకు ప్రతీకగా నిలవనుంది. కులమతాలకు అతీతంగా ప్రజలంతా ధర్మమార్గంలో పయనిస్తూ, పరస్పర ప్రేమాభిమానాలతో జీవించాలని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి పిలుపునిచ్చారు. ప్రజలందరికీ శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహం కలగాలని ఆకాంక్షించారు.

**ఆశ్వయుజ సోమవారం.. దైవ సంకల్పానికి ప్రతీక**

శంకుస్థాపన అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో త్రిదండి చిన్నజీయర్ స్వామి అనుగ్రహ భాషణం చేశారు. రెండు రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న ఖమ్మం నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయ నిర్మాణం ప్రారంభం కావడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో శు భప్రదమని పేర్కొన్నారు. ఆశ్వయుజ మాసంలోని సోమవారం నాడు ఆలయానికి శంకుస్థాపన జరగడం దైవ సంకల్పానికి నిదర్శనమని అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారు ఖమ్మం నగరానికి విచ్చేసేందుకు నేడు తొలి అడుగు పడిందని, ఈ పవిత్ర క్షేత్రం ద్వారా ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు లభిస్తాయని తెలిపారు. దేశంలో ఏ శు భకార్యాన్ని ప్రారంభించినా రైతులు, కుమ్మరులు సహా అన్ని వర్గాల ప్రజలు ముందుగా భగవంతుడిని స్మరించుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగమని వివరించారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రస్తుత టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు టెలివిజన్ మాధ్యమం ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టారని ప్రశంసించారు. భారతీయ సంస్కృతిలోని విశిష్టత ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడంలోనే ఉందని చిన్నజీయర్ స్వామి ఉద్బోధించారు. దేశం, ధర్మం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని.. భేదభావాలు లేకుండా సమస్త మానవాళికి భగవంతుని అనుగ్రహం కలగాలని ఆకాంక్షించడం మన సంప్రదాయమని చెప్పారు. వసుధైక కుటుంబ భావనతో అందరూ బాగుండాలని కోరుకోవడమే మన ధర్మ లక్ష్యమని వివరించారు. శ్రీరాముడు బోయవాడిని, శబరిని, పక్షిరూపంలో ఉన్న జటాయువును, విభీషణుడిని కరుణించిన సందర్భాలను ప్రస్తావిస్తూ.. భగవంతుని



దృష్టిలో కులం, వర్గం కన్నా భక్తి, మంచి మనసు, ధర్మబద్ధమైన జీవనానికే ప్రాధాన్యమని పేర్కొన్నారు. పదిమందికి మేలు జరగాలని కోరుకునేవారంతా మనవారేనని, ఇతరులకు హాని కలగాలని కోరుకునే ధోరణి శత్రుత్వానికి దారితీస్తుందని అన్నారు. కృష్ణుడిని ఆరాధించేవారు మిత్రులు, ద్వేషించేవారు శత్రువులు అనే భావనను బోధాదేవి చెప్పినట్లు ప్రస్తావిస్తూ, మనమంతా ధర్మసూత్రాన్ని అనుసరించాలని సూచించారు. వేదాలు బోధించిన సన్మార్గాన్ని ప్రోత్సహించే ప్రతి ఒక్కరూ కులాలకు అతీతంగా మనకు మిత్రులేనని స్పష్టం చేశారు. కులాల పేరుతో విడిపోకుండా అందరం ఒకే భగవంతుని సంతానమని, ఒకే భూమాతకు చెందినవారమని గుర్తించాలని అన్నారు. ప్రజలందరికీ ఉమ్మడి ఆధ్యాత్మిక గుర్తింపుగా శ్రీ వేంకటేశ్వర స్వామివారు నిలవాలని ఆకాంక్షించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి అలంకార సంప్రదాయంలోని విశేషాలను చిన్నజీయర్ స్వామి వివరించారు. సుమారు వెయ్యి సంవత్సరాల క్రితం రామానుజాచార్యుల కాలంలో ఏర్పాటైన సంప్రదాయం ప్రకారం వారంలోని వివిధ రోజుల్లో స్వామివారికి ప్రత్యేక అలంకారాలు నిర్వహించే విధానం కొనసాగుతోందని తెలిపారు. ఈ సంప్రదాయాల వెనుక భగవదారాధన, ఆధ్యాత్మిక భావన, భక్తుల అచంచల విశ్వాసం అంతర్లీనంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆశ్వయుజ మాసం సోమవారం నాడు శ్రీనివాసుడు భూమిపై అడుగుపెట్టారనే ఆధ్యాత్మిక విశ్వాసాన్ని ప్రస్తావిస్తూ, అదే మాసంలో సోమవారం నాడు ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి శంకుస్థాపన జరగడం స్వామివారి అనుగ్రహానికి నిదర్శనమని వివరించారు.

**ధర్మ పరిరక్షణకు ఆలయాలు చైతన్య కేంద్రాలు**

ఆలయాలు కేవలం పూజలు, ఆచారాలకే పరిమితం కాకుండా.. ధర్మం, మానవత్వం, పరస్పర సహకారం, సామాజిక శ్రేయస్సును పెంపొందించే ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలవాలని చిన్నజీయర్ స్వామి అన్నారు. శ్రీరాముడు, శ్రీ వేంకటేశ్వర స్వామివారి మధ్య విడదీయలేని ఆధ్యాత్మిక అనుబంధం ఉందని పేర్కొన్నారు. భగవంతుని అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, సమాజంలో సద్భావన, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఖమ్మంలో నిర్మించనున్న శ్రీవారి ఆలయాన్ని భక్తులందరూ తమదిగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన మేరకు విరాళాలు అందించాలని, ఒక్క ఇటుక సమర్పించినా ఆలయ నిర్మాణంలో భాగస్వాములైనట్లేనని అన్నారు. టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నేతృత్వంలో సుందరమైన ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఆలయం ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచి, శ్రీవారి సేవలో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తుందని చెప్పారు.

**శ్రీవారి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం నా పూర్వజన్మ సుకృతం: మంత్రి తుమ్మల**

ఖమ్మంలో టీటీడీ ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమానికి విచ్చేసిన త్రిదండి చిన్నజీయర్ స్వామికి, ఆలయ నిర్మాణానికి అనుమతి మంజూరు చేసిన టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడుకు, టీటీడీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరాముడి ఆశీస్సులతో భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, ప్రస్తుతం అవి వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. ఇప్పుడు శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహంతో ఖమ్మంలో టీటీడీ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన జరగడం ఆనందంగా ఉందన్నారు. త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తయి ఖమ్మం ప్రాంతం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**మంత్రి తుమ్మల కృషితోనే ఆలయ నిర్మాణానికి శ్రీకారం: బి.ఆర్. నాయుడు**

ఖమ్మంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణం ప్రారంభం కావడానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి ప్రధాన కారణమని టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు అన్నారు. చిన్నతనంలో విక్రమార్కుడి గురించి చదువుకున్నామని, ప్రస్తుతం మంత్రి తుమ్మల నాగేశ్వరరావులో అలాంటి వ్యక్తిత్వాన్ని చూస్తున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా టీటీడీ ఆధ్వర్యంలో ఆలయాల నిర్మాణం చేపడుతున్నామని, రాబోయే ఏడాది కాలంలో ఐదు వేల ఆలయాలను నిర్మించాలనే ప్రణాళిక ఉందని వెల్లడించారు. అలిపిరి వద్ద రూ.2,700 కోట్లతో సమగ్ర టౌన్‌షిప్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని తెలిపారు. రద్దీ సమయాల్లో సుమారు 20 వేల మందికి వసతి కల్పించేలా ఈ టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో టీటీడీ ఆధ్వర్యంలో ఆలయాల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కొడంగల్ తర్వాత ఖమ్మంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని, కరీంనగర్‌లోనూ త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. టీటీడీ నిబంధనల ప్రకారం స్థానిక ఆలయ నిర్మాణానికి అవసరమైన నిధుల్లో 25 శాతాన్ని స్థానిక భక్తులు సమకూర్చాల్సి ఉంటుందని వివరించారు. ఖమ్మంలో సుమారు రూ.100 కోట్ల విలువైన భూమిని టీటీడీకి కేటాయించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**భక్తుల సహకారంతో శ్రీవారి ఆలయం త్వరితగతిన పూర్తి**

టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ. శరత్ మాట్లాడుతూ.. "వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన? వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి?" అనే శ్లోకం శ్రీ వేంకటేశ్వర స్వామివారి మహిమను చాటుతుందని అన్నారు. టీటీడీ నమూనాలో శ్రీవారి ఆలయం ఖమ్మంలో నిర్మితం కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని, త్రిదండి చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా భూమిపూజ జరగడం మరింత విశేషమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర రాజధానులతో పాటు ముఖ్యమైన పట్టణాల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణానికి టీటీడీ చర్యలు తీసుకుంటోందని వివరించారు. భక్తుల సహకారంతో ఖమ్మం ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.

**ఆలయ నిర్మాణానికి రూ.1.46 కోట్ల విరాళాలు**

శ్రీవారి ఆలయ నిర్మాణానికి పలువురు ప్రజాప్రతినిధులు, దాతలు విరాళాలు ప్రకటించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించిన వివరాల ప్రకారం ఎంపీ బండి పార్థసారథి రెడ్డి రూ.60 లక్షలు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.50 లక్షలు, ఎమ్మెల్సీ తాతా మధు రూ.25 లక్షలు విరాళంగా ప్రకటించారు. కార్యక్రమంలో భోజన ఏర్పాట్లు చేసిన వ్యక్తి కూడా ఆలయ నిర్మాణానికి అదనంగా రూ.11 లక్షలు విరాళంగా అందించారు. ఈ నాలుగు విరాళాల మొత్తం రూ.1.46 కోట్లు. విరాళాలు ప్రకటించిన దాతలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారిపై భక్తి, విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ తమ వంతు విరాళాలు అందించి ఈ పవిత్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, కొత్తగూడెం, సత్తుపల్లి ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మట్టా రాగమయి దయానంద్, టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ. శరత్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ప్రజాప్రతినిధి రాయల నాగేశ్వరరావు, కంబద్రి గుట్ట ఆలయ కమిటీ చైర్మన్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, విద్యుత్, రహదారులు?భవనాలు, రెవెన్యూ, దేవాదాయ తదితర శాఖల అధికారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

జనంసాక్షి

# వేదాంతు లెర్నింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం, అక్టోబర్ 12 (జనంసాక్షి):** ఖమ్మం నగరంలో ఇంటర్మీడియట్ బోర్డు అనుమతులు లేకుండా అనధికారికంగా తరగతులు నిర్వహిస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులను మోసగిస్తున్న కార్పొరేట్ 'వేదాంతు లెర్నింగ్ సెంటర్' పై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీజకు పీడీఎస్‌యూ ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్ మాట్లాడుతూ... నగరంలోని వేదాంతు లెర్నింగ్ సెంటర్‌కు ఇంటర్మీడియట్ బోర్డు నుంచి ఎలాంటి గుర్తింపు, అనుమతులు లేవని స్పష్టం చేశారు. అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా జూనియర్ కళాశాల తరహాలో తరగతులు నడుపుతూ, నాణ్యమైన కార్పొరేట్ విద్య పేరుతో తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయల ఫీజులు దండుకుంటున్నారని మండిపడ్డారు. ప్రస్తుత విద్యాసంవత్సరం పూర్తికాకముందే, రాబోయే 2027?28 విద్యాసంవత్సరానికి సంబంధించి ముందస్తు అడ్మిషన్ల పేరిట ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని, ఆన్‌లైన్‌లో 'ఓయాం' (మెగా వేదాంతు స్కాలర్‌షిప్ అడ్మిషన్ టెస్ట్) పేరుతో పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పరీక్షల్లో మెరిట్ సాధిస్తే ఇంటర్మీడియట్ ఫీజుల్లో భారీ డిస్కౌంట్లు ఇస్తామని ఆశచూపుతూ విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.



ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ఇలాంటి సంస్థలపై విద్యాశాఖ, జిల్లా యంత్రాంగం వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా యాక్టింగ్ కార్యదర్శి తిమ్మిరి రఘు, జిల్లా నాయకులు శ్రీనాథ్, చిట్టిబాబు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో భట్టి విక్రమార్క, నూతి సత్యనారాయణ ఫ్లెక్సీల ధ్వంసం

**దుండగుల చర్యను ఖండించిన పెరుగు ప్రసాద్**



**వైరా, అక్టోబర్ 12 (జనంసాక్షి):** వైరా నియోజకవర్గ కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణలకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చింపివేయడంపై పెరుగు ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఒక్కటి కూడా వదలకుండా చింపివేయడం పిరికిపంద చర్య అని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని గుర్తించి, వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ ఘటన కాంగ్రెస్ పార్టీకి అవమానకరమని పేర్కొంటూ, పార్టీ నాయకత్వం కూడా ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పెరుగు ప్రసాద్ డిమాండ్ చేశారు.



## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో

# దిష్టి బొమ్మ దహనం

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 12 (జనంసాక్షి):** జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎంపీ డాక్టర్ అంగోమ్చా బిమోల్ అకోయిజమ్ పై మహిళా విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురి చెయ్యటాన్ని కండిస్తూన్నాం. నేరం రుజువు అయినా అతనికి శిక్ష పడలేదు అని మణిపూర్ నుండి ప్రతినిధ్యం వహిస్తున్న ఎంపీ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేసారు. అదేవిదంగా రాహుల్ గాంధీ నిన్న ఢిల్లీలో జరిగిన ఘటనలో మహిళా కానిస్టేబుల్ పై దురుసుప్రవర్తన చేయటాన్ని కూడా ఖండిస్తూ, రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది అని జిల్లా మహిళా అధ్యక్షురాలు మందా సరస్వతి తెలిపారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా ఉప అధ్యక్షురాలు పమ్మి అనిత,రాష్ట్ర బజా మోర్చా కార్యవర్గ సభ్యులు సుదర్శన్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి నాగమణి ,ఉప అధ్యక్షురాలు ఫణి కుమారి, కార్యదర్శి సంగీత, శ్రీలక్ష్మి, లక్ష్మి, వల్లల రమేష్ మణికంఠ గోనెలా తదితరులు పాల్గొన్నారు.

## టీబీ బాధితులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం కార్పొరేషన, అక్టోబర్ -12( జనంసాక్షి )** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షయవ్యాధి (టీబీ) బాధితులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. టీబీ బాధితులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, వ్యాధి నుంచి కోలుకునేందుకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. టీబీ బాధితులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడుతూ, పౌష్టికాహారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చికిత్స మధ్యలో నిలిపివేయకుండా పూర్తికాలం కొనసాగించాలని, ఆరోగ్య సిబ్బంది సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, టీబీ ఆసుపత్రి ఇన్‌చార్జి, జిల్లా టీబీ నియంత్రణ అధికారిణి డా. నివేదిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్‌ఎస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

**బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పిజిఆర్**



**గుర్రంపోడు అక్టోబర్ 12 (జనంసాక్షి)** బీఆర్ఎస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిజిఆర్ పిలుపునిచ్చారు. పిజిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో గుర్రంపోడు మండలానికి చెందిన పలువురు నాయకులు, పార్టీ ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ప్రజా సమస్యలు, కార్యకర్తల పాత్ర, రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి అనేక ప్రజా సమస్యలపై పోరాడిన పార్టీ అని, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా నిలవాల్సిన బాధ్యత నాయకులపై ఉందని నాయకులు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలు సంకల్పించారు. ఈ సమావేశంలో గుర్రంపోడు మండల నాయకులు మునుకుంట్ల రాజేష్ రెడ్డి, వేముల యాదయ్యతో పాటు చేపూరు గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సంకటి సందీప్, బీఆర్ఎస్ ఉద్యమకారుడు మారపల్లి యాదయ్య, పుట్టపాక వెంకన్న, కట్టబోయిన అశోక్, పవన్, వినయ్, లాల్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతూ బీఆర్ఎస్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని నాయకులు పేర్కొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి**



**రామన్నపేట, అక్టోబర్ 12 (జనంసాక్షి):** అకాల వర్షాలు తగ్గిపోవడం, వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, రామన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రత్యేక నిధులు కేటాయించాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్ కు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో వరి, పత్తి తదితర పంటలు సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితుల వల్ల తీవ్రంగా నష్టపోయారని అన్నారు. పంటల సాగు కోసం పెట్టుబడులు పెట్టి, ఆశించిన దిగుబడులు రాక రైతులు అప్పుల పాలై దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, రామన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఇప్పటికే తీసుకున్న పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని, ఎలాంటి కొర్రీలు పెట్టకుండా అర్హులైన రైతులందరికీ కొత్త పంట రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బోయిని ఆనంద్, గన్నేబోయిన విజయభాస్కర్, మండల నాయకులు గొరిగే సోములు, ఎండీ రషీద్, వేముల సైదులు, మునికుంట్ల లెనిన్, గంటెపాక శివ కుమార్, మేడి ముకుంద, శానగొండ రాము, పుట్టల ఉదయ్ కుమార్, అవనగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపు ప్రజాస్వామ్యానికి విరుద్ధం



**చంద్రుగొండ, అక్టోబర్ 12 (జనంసాక్షి):** దేశంలో కోట్లాది ఓట్ల తొలగింపు, ప్రతిపక్ష నాయకుల అరెస్టులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడెం జిల్లా నాయకుడు ఎస్.కె. ఉమర్, చంద్రుగొండ మండల కార్యదర్శి వరికూటి వెంకట్రావు విమర్శించారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే విధుల నుంచి తొలగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో ధరావత్ బాలు, ఈ భీముడు, దంజ రమేష్, సామ్య రాము, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి ద్వార ప్రతిష్ఠాపన.. నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**చంద్రుగొండ, అక్టోబర్ 12 (జనం సాక్షి):** మండలంలోని బెండాలపాడు గ్రామానికి చెందిన అంగోత్ ప్రసాద్, సంధ్య దంపతుల ఇందిరమ్మ ఇంటి ద్వార ప్రతిష్ఠాపన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, సర్పంచ్ బొర్రా లలిత, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు లబ్ధిదారుల కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. అలాగే, గ్రామంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాథమికోన్నత పాఠశాల, శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం మధ్య విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓర్సు రామకృష్ణ, మాజీ సర్పంచ్ వీసం రాములు, మాజీ ఎంపీటీసీ కారం వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

